సాక్షి పశ్చిమగోదావరి

మంగళవారం | 18 | జూన్ | 2024



కొండెక్కిన గుడ్డు ధర

కోడిగుడ్డు ధర కొండెక్కి కూర్చుంది. కొద్దిరోజులుగా రేటు ఎగబాకుతోంది. రిటైల్‌గా మార్కెట్‌లో రూ.7కు విక్రయిస్తున్నారు. 8లో



మల్చింగ్‌తో తేమ సంరక్షణ

మెట్ట ప్రాంతాల్లో నేలలో తేమ సంరక్షణకు మల్చింగ్ విధానాన్ని పాటించాలని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సూచించారు. 8లో



వరాల వెంకన్న రథోత్సవం

అత్తిలి మండలం ఈడూరులో వరాల వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా తీర్థం, రథోత్సవం నేత్రపర్వంగా జరిగాయి. 8లో

న్యూస్‌రీల్

'అనూహ్యం'కు బహుమతులు



బహుమతి అందుకుంటున్న పాలకొల్లు నటీనట సంక్షేమ సమాఖ్య సభ్యులు

పాలకొల్లు అర్బన్: విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో హర్ష క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి నాటిక పోటీల్లో పాలకొల్లు నటీనట సంక్షేమ సమాఖ్య ప్రదర్శించిన 'అనూహ్యం' నాటిక తృతీయ ఉత్తమ ప్రదర్శన బహుమతి గెలుచుకుంది. ఉత్తమ ద్వితీయ రచనగా నాటిక రచయిత తాళాబత్తుల వెంకటేశ్వరరావు, ఉత్తమ ద్వితీయ నటుడిగా ఆనందయ్య పాత్రధారి ఎంపీ రాజర్షి, ఉత్తమ ఆహార్యం పి.శ్రీధర్ బహుమతులు గెలుచుకున్నారు. నాటికలో తాళాబత్తుల వెంకటేశ్వరరావు, మాదిరెడ్డి శ్రీనివాస్, శ్యామ్ శేఖర్, జ్యోతిరాణి, మాధవి నటించి ప్రేక్షకులను మెప్పించారని నిర్వాహకుడు గుడాల హరిబాబు సోమవారం విలేకరులకు తెలిపారు.

బీసీ జనాభాను శాస్త్రీయంగా లెక్కించాలి



మాట్లాడుతున్న బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లంక వెంకటేశ్వరరావు

ఏలూరు (టూటౌన్): ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు బీసీల జనాభాను శాస్త్రీయంగా లెక్కించాలని బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లంక వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక జిల్లా యాదవ సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం బీసీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ముమ్మరంగా ఓటింగ్‌లో పాల్గొని మెజార్టీ స్థానాల్లో ఎమ్మెల్యేలను గెలిపించారని, ప్రభుత్వ ఏర్పాటులో బీసీల కృషి, శ్రమ కనిపిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో బీసీల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. బీసీ జయహో పేరుతో బీసీ మేనిఫెస్టో ప్రకటించినపుడు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు తక్షణం బీసీ జనాభాను శాస్త్రీయంగా లెక్కించాలని డిమాండ్ చేశారు. జనాభా పెరుగుదల ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన 15 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించారని, అలాగే బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు మొత్తంగా 29 శాతమే రిజర్వేషన్లు కల్పిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఏ, బీ, సీ, డీ, ఈ వారీగా వర్గీకరించి అమలు చేయాలని కోరారు. సమావేశంలో యాదవ సంఘం నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, గొర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

నరసాపురం: నరసాపురం కోర్టు ఆవరణలో ఈనెల 29వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ తెలిపారు. అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. రాజీ చేసుకోదగ్గ సివిల్, క్రిమినల్ అన్ని కేసులు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. న్యాయవాదులు, పోలీసులు సహకరించి వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు



ఏలూరులోని కర్బలా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం పెద్దలు బక్రీద్ విశిష్టతను వివరించారు.

–సాక్షి, నెట్‌వర్క్



భీమడోలులో బక్రీద్ ప్రాముఖ్యతను వివరిస్తున్న మత బోధకుడు



ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు

కొబ్బరి ధర పతనం

- మందగించిన ఎగుమతులు
- జిల్లా కొబ్బరికి తగ్గిన డిమాండ్
- తమిళనాడు రాష్ట్రంలో అధిక దిగుబడుల ప్రభావం
- జిల్లాలో 25 వేల ఎకరాల్లో కొబ్బరి సాగు



పంజావేమవరంలో కొబ్బరి కాయలు ఒలుస్తున్న కార్మికుడు

భీమవరం: కొబ్బరి ధరలు కుదేలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గోదావరి జిల్లాల్లో దిగుబడులు తగ్గడంతో పాటు తమిళనాడులో అధిక దిగుబడులు, అక్కడ కొబ్బరి కాయల నాణ్యత బాగుండటంతో ఇక్కడ నుంచి ఎగుమతులు మందగించాయి. జిల్లాలో సుమారు 25 వేల ఎకరాల్లో కొబ్బరి సాగు ఉండగా చేపలు, రొయ్యల చెరువు గట్లు, ఆర్అండ్‌బీ, పుంతరోడ్ల మార్జిన్లలో పెద్ద సంఖ్యలో కొబ్బరి చెట్లు ఉన్నాయి. రైతులతోపాటు వేలాది మంది దింపు, ఒలుపు, మోత కార్మికులు కొబ్బరి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రైతులకు 1,000 పచ్చి కొబ్బరి కాయలు రూ.7 వేల, కురిడి కాయలకు రూ.12 వేల వరకు ధరలను వ్యాపారులు చెల్లిస్తున్నారు. జిల్లాలో వరి సాగు తర్వాత ఆదాయం ఇచ్చే పంటల్లో కొబ్బరి ప్రధానమైంది. ప్రధానంగా పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో కొబ్బరి వ్యాపారం, ఎగుమతులపై ఆధారపడి వేలాది మంది జీవిస్తున్నారు.

30 వేల మందికి ఉపాధి

గతంలో జిల్లా నుంచి మహారాష్ట్ర, రాజస్థాన్, ఒడిసా, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక తదితర రాష్ట్రాలకు కొబ్బరి ఎగుమతి అయ్యేది. రోజుకు సుమారు 100 లారీల్లో రూ.30 లక్షల విలువైన పంట ఎగుమతులు ఉండేవి. దీంతో కొబ్బరి ఒలుపు, నాణ్యత పరిశీలన, ఎగుమతులు వంటి పనులపై ఆధారపడి సుమారు 30 వేల మంది కార్మికులు ఉపాధి పొందేవారు. అయితే జిల్లాలో కొబ్బరికి తెగుళ్ల ఆశించడంతో దిగుబడులు తగ్గాయి. గతంలో ఏటా పదిసార్లు కొబ్బరి దింపులు తీసే రైతులు ప్రస్తుతం ఆరేడు దింపులకే పరిమితమవుతున్నారు. అంతేగాకుండా కొబ్బరి దింపు, ఒలుపు వంటి ఖర్చులు కూడా పెరిగాయి. దీనికి తోడు తమిళనాడులో కొబ్బరి దిగుబడులు పెరగడం, వాటి నాణ్యత, సైజు బాగుండటంతో ఇక్కడ కొబ్బరికి గిరాకీ తగ్గి ధర పతనమైనట్టు వ్యాపారులు చెబుతున్నారు. రెండు నెలలుగా మూఢం కారణంగా శుభకార్యాలు, పండగలు లేకపోవడంతో స్థానికంగా వినియోగం కూడా తగ్గిందని చెబుతున్నారు. తమిళనాడు కొబ్బరి నాణ్యత బాగుండటంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు అటుగా మక్కువ చూపుతున్నారు. జిల్లా నుంచి ప్రస్తుతం ఎగుమతులు అంతగా లేకపోగా రానున్న రోజుల్లో మంచి ధర వస్తుందనే ఆశతో వ్యాపారులు కొబ్బరిని రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వచేస్తున్నారు.

దిగుబడులు తగ్గాయి



కొబ్బరి ధరలతో పాటు దిగుబడులు కూడా తగ్గడంతో ఇబ్బంది పడుతున్నాం. గతంలో ఏటా 10 సార్లు కొబ్బరికాయల దింపులు తీస్తే ఇప్పుడు ఆరేడు దింపులకు పరిమితం కావాల్సి వస్తోంది. ధరలు తగ్గడంపాటు దింపు ఒలుపు ఖర్చులు కూడా పెరిగాయి. దీంతో రైతుల్లో కొబ్బరి సాగుపై మక్కువ ఏటేటా సన్నగిల్లుతోంది.

–పంజా సురేష్, వేమవరం

ధర పెరుగుతుందనే ఆశతో..



తమిళనాడు కొబ్బరి నాణ్యత, సైజు బాగుండటంతో మన కొబ్బరికి జాతీయ మార్కెట్‌లో గిరాకీ తగ్గింది. దీంతో ఇక్కడ కొబ్బరి ధరలు కూడా తగ్గుతున్నాయి. కొబ్బరి దింపు, ఒలుపు, ఎగుమతులు ఖర్చులు పెరగడం ఇబ్బందికరంగా మారింది. రానున్న రోజుల్లో ధర పెరుగుతుందనే ఆశతో వ్యాపారులు కొబ్బరి నిల్వ చేస్తున్నారు.

– గంధం త్రినాథులు, కొబ్బరి వ్యాపారి, మేడపాడు

బాల్య వివాహం చట్టరీత్యా నేరం



తల్లిదండ్రుల నుంచి హామీ పత్రం తీసుకుంటున్న ఐసీడీఎస్ అధికారులు

గణపవరం: గణపవరంలో నిర్వహించ తలపెట్టిన బాల్య వివాహాన్ని ఐసీడీఎస్ అధికారులు సోమవారం అడ్డుకున్నారు. గణపవరంలోని ఒక చర్చిలో వీరవాసరానికి చెందిన యువకుడికి నిడమర్రు మండలం తోకలపల్లికి చెందిన బాలికతో వివాహం చేస్తున్నట్టు సమాచారం అందడంతో గణపవరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.చంద్రావతి, కానిస్టేబుల్ ఓవీ సురేష్, మహిళా పోలీస్ సౌజన్య వెళ్లి అడ్డుకున్నారు. సూపర్‌వైజర్ చంద్రావతి బాలిక తల్లిదండ్రులతో మాట్లాడుతూ బాల్యవివాహం చట్టరీత్యా నేరమని, రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన వారిపై కూడా కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలకు యుక్త వయస్సు వచ్చే వరకూ వివాహం చేయమని తల్లిదండ్రుల నుంచి హామీ పత్రం తీసుకున్నారు.

పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలన



పోలవరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి పనులను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

పోలవరం రూరల్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 11.50 గంటలకు హెలికాప్టర్‌లో ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకున్న ఆయనకు మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్, ఆరిమిల్లి రాధాకృష్ణ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి వ్యూ పాయింట్ వద్దకు చేరుకున్న ఆయనకు చీఫ్ ఇంజనీర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రాజెక్టులో పనుల తీరును వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్పిల్‌వే 26వ బ్లాక్ పనుల ప్రగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. గైడ్‌బండ్, గ్యాప్–3, గ్యాప్–1, గ్యాప్–2లో పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారుల నుంచి తెలుసుకున్నారు. అలాగే పవర్‌హౌస్ డౌన్ స్ట్రీమ్, అప్ స్ట్రీమ్‌లలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. సీఎం చంద్రబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడి సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. ఎమ్మెల్యేలు సొంగా రోషన్‌కుమార్, పితాని సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటీడీఏ పీఓ సూర్యతేజ, ఆర్డీఓ అద్దయ్య తదితరులు ఉన్నారు.

ఎండలతో సిబ్బందికి ఇబ్బందులు

సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లాస్థాయి అధికారులు ముందుగానే ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకున్నారు. ప్రాజెక్టు ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు వచ్చిన సిబ్బంది ఎండ తీవ్రతతో ఇబ్బంది పడ్డారు. అలాగే పోలీసులు విధి నిర్వహణలో అవస్థలు పడ్డారు. తాగునీరు కూడా సరిగా ఏర్పాటు చేయలేదనే విమర్శలు వచ్చాయి.

వాయు త్రిలింగ క్షేత్రంలో ఏకాదశి పూజలు



శివదేవునికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

పాలకొల్లు అర్బన్: వాయు త్రిలింగ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శివదేవునిచిక్కాలలో పార్వతీ సమేత శివదేవస్వామికి సోమవారం జ్యేష్ఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు చేశారు. పార్వతీ అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అర్చకస్వామి ర్యాలి శివాజీ భక్తులకు గోత్రనామాలతో అర్చన చేశారు. అలాగే సంతాన ప్రాప్తి కోసం భక్తులు ఆలయ ఆవరణలో కొబ్బరిమొక్కలు నాటారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈఓ నామాల రంగరాజన్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సేవలందించారు.

'పవర్'ఫుల్‌గా వినియోగం

- ఎండల తీవ్రతతో పెరిగిన విద్యుత్ వాడకం
- ప్రజల అవసరాలకు అనుగుణంగా సరఫరా
- గత నెలలో ఉమ్మడి జిల్లాలో 402 మి. యూనిట్ల వినియోగం



ఆకివీడు: మండుతున్న ఎండలు, ఉక్కపోతతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. అలాగే వాతావరణంలో మార్పులతో ఆక్వారంగంలో విద్యుత్ వాడకం కూడా ఎక్కువైంది. గృహాలు, పరిశ్రమలు, కార్యాలయాల్లో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వాడకం సగటున పెరగడం కూడా ఇందుకు కారణమైంది. ధనిక వర్గాలతో పాటు మధ్యతరగతి, పేద వర్గాలు కూడా ఏసీల వాడుతుండటంతో విద్యుత్ వాడకం కూడా పెరుగుతోంది. గత మే నెలలో పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో 402 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం కావడం ఇందుకు అద్దం పడుతోంది. ఏలూరు విద్యుత్ సర్కిల్ పరిధిలో పశ్చిమగోదావరి, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో మొత్తంగా ఎల్‌టీ, హెచ్‌టీ లైన్ల వినియోగం 513.44 మిలియన్ యూనిట్లుగా ఉంది.

సుమారు 12 లక్షల కుటుంబాలు

ఎండ తీవ్రతతో పగలు, రాత్రి తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఫ్యాన్లు, ఏసీలు తిరుగుతున్నాయి. కొన్ని ఇళ్లల్లో 15 నుంచి 20 గంటల పాటు ఏసీలు పనిచేసున్నాయి. జిల్లాలో సుమారు 12 లక్షల కుటుంబాలు ఉండగా ప్రజలందరికీ పూర్తిస్థాయిలో వారి అవసరాలకు అనుగుణంగా గత ప్రభుత్వం విద్యుత్‌ను సరఫరా చేసింది. గృహావసరాలకు ఎటువంటి కోతలు అమలు చేయకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యమిచ్చింది. స్థానిక ఉత్పత్తితో పాటు ఇతర రాష్ట్రాలతో కూడా విద్యుత్ ఒప్పందాలు చేసుకుని, కొత్తగా లైన్లు, సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసుకుని నాణ్యతతో కూడిన విద్యుత్‌ను పూర్తిస్థాయిలో అందించింది.

ఆక్వానూ కుదిపేసిన వాతావరణం

ఆక్వా రంగాన్ని వాతావరణం కుదిపేసింది. వాతావరణ మార్పులతో రొయ్యల చెరువుల్లో వైరస్‌లు, తెగుళ్లు వ్యాప్తి చెందాయి. దీంతో రొయ్యల చెరువుల్లో నిరంతరం ఏరియేటర్లు తిరగడం వల్ల ఆక్సిజన్ కొంత మేర రొయ్యలకు అందుతోంది. ప్రభుత్వం ఆక్వారంగానికి కూడా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేసింది. మొత్తంగా మే నెలలో 137.90 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. ప్రభుత్వం విద్యుత్ చార్జీల సబ్సిడీ కింద రూ.27.56 కోట్లను భరించింది.

విద్యుత్ వినియోగం (మిలియన్ యూనిట్లలో)

జిల్లా	ఎల్‌టీ లైన్లు	హెచ్‌టీ లైన్లు	ఆక్వా	మొత్తం
ఏలూరు	115.94	33.41	28.82	178.17
పశ్చిమగోదావరి	98.34	19.40	106.97	224.71

ఎన్నడూ లేని ఉష్ణోగ్రత



ఈ ఏడాది ఉష్ణోగ్రతలు భారీగా ఉన్నాయి. గతంలో కంటే వాతావరణంలో వేడి అధికంగా ఉంది. తేమ శాతం పూర్తిగా పడిపోవడంతో ఉక్కపోత ఎక్కువగా ఉంది. దీంతో ఇల్లు వదిలి బయటకు వెళ్లాలంటే భయమేస్తోంది. ఇంట్లోనే ఏసీ పట్టున ఉంటున్నాం.

– మెదవంకల రత్నకుమార్, రిటైర్డ్ హెచ్‌ఎం, ఆకివీడు

ఇంటి పట్టునే..



గతంలో ఎండల్లో పనులకు వెళ్లినా అలసట ఉండేది కాదు. ప్రస్తుతం అలా లేదు. చెట్ల కింద కూర్చున్నా గాలి ఉండటం లేదు. రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నాయి. గతంలో ఏ చెట్టు నీడనో సేదతీరేవాళ్లం. ఇప్పుడు ఇంట్లో ఏసీలో తప్ప బయట ఉండలేకపోతున్నాం.

– దుద్ది జయమ్మ, ఆకివీడు

విద్యుత్ కోతలు లేకుండా..



ఏలూరు సర్కిల్ పరిధిలో గత మే నెలలో విద్యుత్ వినియోగం అధికంగా ఉంది. సాధ్యమైనంత వరకూ విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేశాం. ఎల్‌టీ, హెచ్‌టీ లైన్‌ల ద్వారా రూ.341.65 కోట్లు, ఆక్వా విద్యుత్ ద్వారా రూ.35.21 కోట్ల ఆదాయం వచ్చింది.

– సాల్మన్‌రాజు, విద్యుత్ ఎస్‌ఈ, ఏలూరు

● మృగశిర కార్తెలోనూ ఉష్ణ తాపం



మృగశిర కార్తెలోనూ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మండుతున్న ఎండలతో ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. సాధారణంగా రోహిణి కార్తె అనంతరం వచ్చే మృగశిర కార్తెలో తొలకరి జల్లులతో వాతావరణం చల్లబడుతుంది. అయితే ఇందుకు భిన్నంగా జిల్లావ్యాప్తంగా సోమవారం ఎండ మండిపోయింది. గరిష్ఠంగా 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం బెంబేలెత్తారు. పలు ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచే వేడి గాలులు వీచాయి. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. గుండుగొలను నుంచి భీమడోలు వరకు జాతీయ, రాష్ట్ర రహదారులు బోసిగా కనిపించాయి.

– భీమడోలు



తొళక్క వాహనంపై స్వామివారి ఊరేగింపు

నేత్రపర్వం.. ఏకాదశి ఉత్సవం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రంలో శ్రీవారికి ఏకాదశి ఉత్సవాన్ని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. క్షేత్ర పురవీధుల్లో జరిగిన తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అర్చకులు తొళక్క వాహనంపై ఉంచి సుగంధ భరిత పుష్పమాలికలతో విశేషంగా అలంకరించారు. అనంతరం పూజాదికాలను జరిపి హారతులిచ్చారు. ఆ తర్వాత స్వామివారి వాహనం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా క్షేత్ర పురవీధులకు పయనమైంది. ఇంటింటా స్వామివారికి భక్తులు నీరాజనాలు అర్పించారు.

క్లుప్తంగా

నాటుసారా బట్టీలపై దాడులు



ఎల్ఎన్‌డీపేటలో బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

పోలవరం రూరల్: పోలవరం మండలం ఎల్ఎన్‌డీపేట గ్రామ సమీపంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించింది. ఇన్‌స్పెక్టర్ కె.వీరబాబు ఆధ్వర్యంలో సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి 3,200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశారు.

న్యాయం చేయకపోతే ఆమరణ దీక్ష



సరిపల్లె సీపీఎఫ్ కంపెనీ వద్ద వంటా-వార్పు చేస్తున్న ఉద్యోగులు

గణపవరం: గణపవరం సీపీఎఫ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు న్యాయం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షలకైనా సిద్ధమని కంపెనీ ఉద్యోగులు ప్రకటించారు. తమకు న్యాయం చేయాలని, నియామక సమయంలో కంపెనీ యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ సోమవారం ఉద్యోగులు కంపెనీ గేటు ముందు వంటావార్పు చేసి తమ నిరసన తెలిపారు. న్యాయం జరిగేవరకూ ఆందోళన కొనసాగిస్తామన్నారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

కొయ్యలగూడెం: ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందింది. కన్నాపురం రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న కంకర (రజకుల) కోనేరు చెరువులో వృద్ధురాలి మృత దేహాన్ని సోమవారం గుర్తించారు. పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలి మృతదేహాన్ని వెలికి తీసి అంత్యక్రియలు నిర్వహించారు. చెరువుగట్టునే యాచక వృత్తి చేసుకునేదని చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు.

కొండెక్కిన కోడిగుడ్డు ధర

బహిరంగ మార్కెట్‌లో ఒక్కొక్కటి రూ.7



నూజివీడు: కోడిగుడ్డు ధర కొండెక్కి కూర్చుంది. కొద్దిరోజులుగా రేటు ఎగబాకుతోంది. స్థానిక రైతు బజారులో కోడిగుడ్డు ధర రూ. 6కు చేరింది. బహిరంగ మార్కెట్‌లో రిటైల్‌గా రూ.7కు విక్రయిస్తున్నారు. కొన్ని చోట్ల అంత కంటే ఎక్కువకే అమ్ముతున్నారు. 30 కోడిగుడ్ల అట్ట రూ.180 అమ్ముతున్నారు. పది రోజుల క్రితం రూ.160 ఉన్న అట్ట ఒక్కసారిగా పెరిగింది. నిలకడ లేకుండా ప్రతి రోజూ ఐదు నుంచి పదిహేను పైసల వరకు గుడ్డు ధర పెరుగుతోంది. ఇది మరింత పెరగనుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. కోడిగుడ్డు ధర పెరగడంతో హోటళ్లలో ఆమ్లెట్ ధర సైతం పెంచేస్తున్నారు. ఒకవైపు కూరగాయల ధరలు పెరుగుతుండగా, దానికి సమాంతరంగా గుడ్డు ధర కూడా పెరుగుతుండటంతో మధ్య, దిగువ తరగతి ప్రజలు జేబుకు చిల్లు పడుతోంది.

పెరుగుతున్న డిమాండ్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రతి రోజూ, ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో వారానికి ఐదురోజులు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రతిరోజూ కోడిగుడ్లను విద్యార్థులకు అందిస్తున్నారు. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో నూడిల్స్ బండ్లు పెరగడంతో వీటి వాడకం విపరీతంగా పెరిగింది. దీంతో ఇటీవల కోడిగుడ్లకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి పెరగకపోవడంతో ధర పెరుగుతోందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

కొనుగోలుదారులపై భారం

తక్కువ ధరకు లభించే పౌష్టికాహారంగా కోడిగుడ్డును పేదలు ఎక్కువగా తింటారు. ఇప్పుడు కోడిగడ్డు ధర రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గుడ్డును కొనాలంటే సామాన్యులు ఆలోచిస్తున్నారు.

అన్ని రేట్లూ పెరిగిపోయాయి



కోడిగుడ్ల ధర రోజురోజుకు పెరుగుతోంది. గుడ్డు రూ.7 పలుకుతోంది. ఇటు కూరగాయలు పెరిగి, అటు కోడిగుడ్లు పెరిగితే సామాన్యులు, పేదలు పచ్చడి మెతుకలకే పరిమితమవ్వాలి. -మెట్టుపల్లి లక్ష్మి, ఆగిరిపల్లి

వైభవంగా శ్రీవరాల వెంకన్న రథోత్సవం



శ్రీవరాల వెంకటేశ్వర స్వామి



ఈడూరులో స్వామి వారి రథాన్ని లాగుతున్న భక్తులు

అత్తిలి: ఈడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీవరాల వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తీర్థ మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం సంకు వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, గెల్లు వీరాంజనేయ వెంకటరమణ, రమాదేవి దంపతులచే స్వామికి సుప్రభాత సేవ, మేలు కొలుపు, తోమాలసేవ నిర్వహించారు. పరిసర ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. హరే శ్రీనివాస కోలాట భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అఖండ అన్న సమారాధన నిర్వహించారు. స్వామివారి రథోత్సవం వైభవంగా జరిగింది. రథంపై స్వామి, అమ్మవార్లను ఉంచి మేళతాళాలు, విచిత్ర వేషధారణల నడుమ నిర్వహించిన రథోత్సవం భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగింది. అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.

పెనాల్టీలు లేకుండా చర్యలు తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం: అదనంగా పండిన వర్జీనియా పొగాకుకు పెనాల్టీలు లేకుండా అమ్ముకోవడానికి అనుమతులు ఇప్పించాలని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరిని ఎస్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘం నాయకులు కోరారు. సోమవారం రాజమండ్రిలోని క్యాంపు కార్యాలయంలో పురందేశ్వరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్‌లో వచ్చిన మిచాంగ్ తుపాను వల్ల ఎస్ఎల్ఎస్ ఏరియా 50 వేల ఎకరాల్లో వర్జీనియా దెబ్బతిందన్నారు. పంటతో పాటు వ్యవసాయ పరికరాలు నష్టపోయామని, పొలాలు మేటలు వేశాయన్నారు. రెండవ సారి పంట వేశామని, లేత ముదురు పొగాకు కలిపి వర్జీనియా పొగాకు బోర్డు ఇచ్చిన కోటాకు మించి పంట పండిందన్నారు. తుఫాను వల్ల కలిగిన నష్టం, రెండోసారి పంట వేయడం వల్ల పెరిగిన పెట్టుబడుల దృష్ట్యా అదనపు పంటకు పెనాల్టీ లేకుండా అమ్ముకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరారు. కేంద్ర వాణిజ్య మంత్రితో మాట్లాడతానని పురందేశ్వరి హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వర్జీనియా రైతు సంఘాల నాయకులు కరాటం రెడ్డిబాబు, పరిమి రాంబాబు, సత్రం వెంకటరావు, అట్లూరి సతీష్, కాకర్ల వివేకానంద, ఇల్లూరి రాంబాబు తదితరులు ఉన్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

అత్తిలి: ఉనికిలి గ్రామంలో ఇటీవల జరిగిన హత్య ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై వి.రాంబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఉనికిలి గ్రామానికి చెందిన వసంతాడ బెంజిమన్ అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన కంకిపాటి రమేష్, రఘుతో పాత గొడవలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని గత నెల 12న బెంజిమన్ తలపై ఇద్దరూ తలపై కొట్టడంతో బెంజిమన్ గాయపడ్డాడు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 1న మృతిచెందాడని, బెంజిమన్ భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వెల్లడించారు.

ప్రమాదవశాత్తూ చీరంటుకుని వృద్ధురాలి మృతి

ఉండి: చుట్ట కాల్చేందుకు అగ్గిపుల్ల వెలిగించగా.. అది చీరపై పడి కాలిపోవడంతో మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెరుకువాడ కాలువపేటకు చెందిన రీసు రావులమ్మ(80) ఈ నెల 8న మధ్యాహ్నం 3 గంటల సమయంలో చుట్ట కాల్చేందుకు అగ్గిపుల్ల వెలిగించింది. చుట్ట వెలిగించుకున్న రావులమ్మ అగ్గిపుల్ల చీరకు అంటుకోవడాన్ని గమనించకపోవడంతో బట్టలు అంటుకుని ఆమె పొట్ట, మోకాలు భాగం కాలిపోయాయి. ఇంట్లో అందరూ పొలంపనులకు వెళ్లిపోవడంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. సాయంత్రం వచ్చిన కుటుంబీకులు ఆమెను చూసి భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. చికిత్స పొందుతూ రావులమ్మ 17న మృతి చెందినట్లు ఆమె కుమారుడి ఫిర్యాదు మేరకు ఏఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైన్ స్నాచింగ్‌పై ఫిర్యాదు

జంగారెడ్డిగూడెం: మహిళ మెడలో గొలుసు చోరీపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐసీఐసీఐ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న వెదుళ్ల ఫణీంద్రకు అశ్వారావుపేట రోడ్‌లో శివసాయి హోమ్ ఫుడ్స్ షాపు ఉంది. ఈ షాపును ఆయన భార్య లావణ్య, తల్లి చూసుకుంటున్నారు. ఈ నెల 17న ఉదయం లావణ్యను షాపునకు తీసుకువెళ్లేందుకు ఫణీంద్ర ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఇంతలో గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్‌పై వెనుక నుంచి వచ్చి లావణ్య మెడలోని 4 కాసుల బంగారు గొలుసును లాక్కుని పారిపోయాడు. దీంతో ఫణీంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అటవీ సంరక్షణ చట్టం రద్దు చేయాలి



తీర్మానాలను వెల్లడిస్తున్న రైతు కూలీ సంఘం సభ్యులు

ఏలూరు (టూటౌన్): అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు అడవుల నుంచి ఆదివాసీలను గెంటేసే అటవీ సంరక్షణ చట్టం 2023 రద్దు చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ డిమాండ్ చేశారు. మహాసభల ముగింపు అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహాసభల్లో మొత్తం 17 తీర్మానాలను ప్రవేశ పెట్టి ఆమోదించామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సమగ్ర, శాస్త్రీయ, పునరావాసం కల్పించాలన్నారు. కొండ మోదులు గిరిజనులతో 2017లో చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, మద్యం ఉత్పత్తులను, అమ్మకాలను రద్దు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలిపి వేయాలని, నూతన ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక చట్టాలను, విధానాలు వెనక్కి తీసుకోవాలన్నారు. కార్మికుల కనీస హక్కులను రద్దు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలన్నారు. కృష్ణా జిల్లాలో సాగు నీటి కాలువలకు పూర్తి స్థాయిలో పూడిక తీయించాలని, గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో దాదాపు ఏడు మండలాలకు సాగు నీరు అందించే వరికిపూడిసెల ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డి.వర్మ, సహాయ కార్యదర్శి షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి పథకాలకు రూ.5.24 లక్షల విరాళం



దాత సుధీర్ కుటుంబానికి విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఈఓ త్రినాథరావు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదానం, విమానగోపుర స్వర్ణమయ పథకాలకు ఇద్దరు భక్తులు వేర్వేరుగా సోమవారం రూ. 5,24,116లు విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన కాకులపాటి సుధీర్, కనకవల్లి దంపతులు విమానగోపుర స్వర్ణమయ పథకానికి జమ చేసిన రూ.4,13,000 చెక్కును ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావుకు ఆయన చాంబర్‌లో అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబానికి ఆయన విరాళం బాండ్ పత్రాన్ని అందించి అభినందించారు. ఏలూరుకు చెందిన నార్ని వీర వెంకటేష్ నిత్యాన్నదాన పథకానికి రూ. 1,11,116లు ఆలయ కార్యాలయంలో జమచేయగా, దాతకు ఆలయ ఏఈఓ విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

మెకానిక్ కుమారుడికి లండన్ కాలేజీలో సీటు



నంద కిషోర్‌ను అభినందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): మోటారు మెకానిక్ కుమారుడు లండన్‌లోని అత్యుత్తమ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందడం స్ఫూర్తిదాయకమని జిల్లా యాదవ సంఘం నాయకులు కొనియాడారు. స్థానిక అమీనాపేట ఏటిగట్టు వద్ద గల జిల్లా యాదవ సంఘం కార్యాలయంలో సోమవారం ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ పడమర వీధిలో యాదవ కుటుంబానికి చెందిన మోటారు సైకిల్ మెకానిక్ జక్కుల రాజు కుమారుడు నంద కిషోర్ పంజాబ్‌లోని ఎల్‌పీ యూనివర్సిటీలో బయోకెమిస్ట్రీలో బీఎస్సీ పూర్తి చేశాడని తెలిపారు. అప్లైడ్ జెనోమిక్స్ (జెనెటిక్స్) కోర్సులో ఎమ్మెస్ చేయడానికి ప్రపంచంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో రెండో స్థానంలో ఉన్న లండన్ ఇంపీరియల్ కాలేజీలో సీటు ఇవ్వడం విశేషమని తెలిపారు. ఈ ఏడాదిలో లండన్ ఇంపీరియల్ కాలేజీ నుంచి భారతదేశంలో ఇద్దరికి మాత్రమే సీటు దక్కగా, ఇందులో నందకిషోర్ ఒకరని చెప్పారు. జిల్లా యాదవ సంఘం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నందకిషోర్, ఆయన తండ్రి రాజును పలువురు యాదవ సంఘం ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కిలారపు బుజ్జి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి గొర్ల రామారావు, నగర అధ్యక్షుడు బొట్టా అజయ్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షుడు ఆకుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు లేక రాత్రంతా జాగారం



తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డు సబ్ స్టేషన్ వద్ద యువత ఆందోళన

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం పట్టణంలో ఆదివారం ఈదురుగాలుల వల్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాలలో రాత్రి 11 గంటలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించగా.. చాలా ప్రాంతాల్లో అర్ధరాత్రి 12, 2, 3 గంటల వరకూ కరెంటు సరఫరా జరగలేదు. ప్రధాన లైన్లలో లోపాలను పునరుద్ధరించినా, అనేక ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సెక్షన్లు పోయాయి. పాతూరు, వీకర్స్‌కాలనీ, సాలిపేట, సిపాయిపేట, మహాలక్ష్మినగర్, సుబ్బారావుపేట తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. అర్ధరాత్రి హౌసింగ్‌బోర్డు సబ్ స్టేషన్ వద్దకు వెళ్లిన యువకులు మరమ్మతులు చేపట్టాలని అధికారులను, సిబ్బందిని నిలదీసి నిరసన వ్యక్తం చేశారు. విషయాన్ని కొందరు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యుత్ సమస్య పరిష్కారంపై బొలిశెట్టి అధికారులతో మాట్లాడారు. చాలా ప్రాంతాలలో ప్రజలు ఉదయం వరకు నిద్ర లేకుండా జాగారం చేశారు. పాతూరు వినాయకుడి గుడి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో లోపాలు ఉండడంతో సోమవారం మరో ట్రాన్స్‌ఫార్మర్ తీసుకొచ్చారు. దానిని ఏర్పాటు కోసం సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ట్రాన్స్‌ఫార్మర్ బిగించే సరికి సాయంత్రం 6.30 గంటల సమయమైంది. అనంతరం విద్యుత్‌ను పునరుద్ధరించారు.

రాగి వైరు చోరీ

జంగారెడ్డిగూడెం: ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి వైరు చోరీపై లక్కవరం విద్యుత్ ఏఈ మంద జోసెఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ పీసీహెచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కేతవరం గ్రామంలోని తోలేటి నరసింహమూర్తి పొలాల్లోని 3 ఫేజ్ 16కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని రాగివైరు చోరీ చేసినట్లు గుర్తించి, ఫిర్యాదు చేశారని హెచ్‌సీ తెలిపారు.

మల్చింగ్‌తో నేలలో తేమ సంరక్షణ

పాడి - పంట



మిర్చి పంటలో మల్చింగ్ విధానం

నూజివీడు: మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయానికి బోరుబావులే ఆధారం. వర్షాభావ పరిస్థితులలో భూగర్భజలాలు పడిపోయి బోరుబావుల్లో నీటిమట్టం పడిపోతోంది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి నీటినే సద్వినియోగం చేసుకుని పంటలు సాగుచేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుబాటులోనే ఉన్న నీటిని ఉపయోగించుకుని ఎక్కువ పొలం సాగుచేసుకునే విధానాలను రైతులు అవలంభించాలి. నేలలో తేమ సంరక్షణ పద్ధతుల గురించి రైతులకు వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ ఆధ్వర్యంలో నూజివీడు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్తిపాటి విజయలక్ష్మి అవగాహన కల్పించడమే కాకుండా, ఈ విధానం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు పలు సూచనలు చేస్తున్నారు.

మల్చింగ్‌తో నేల కోతకు పరిష్కారం

మల్చింగ్ అంటే...వ్యవసాయ భూముల్లోని సారవంతమైన నేలలను పట్టి ఉంచి, నేలలోని తేమను పరిరక్షించేందుకు నేలపైన మొక్క మొదలు చుట్టూ పొరలుగా పదార్థాలు పరిచి ఉంచడం.మల్చింగ్ చేయడానికి సేంద్రీయ, ప్లాస్టిక్ పదార్థాలను ఉపయోగిస్తారు.

వ్యవసాయభూమిలో ప్రధాన పంటలు సాగుచేయని సమయంలో నేలలను కత్తిరించిన గడ్డిముక్కలతో పరిచి మల్చింగ్ చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వేగవంతమైన గాలులకు, వర్షాల వల్ల సారవంతమైన నేలలు కోతకు గురికాకుండా ఉంటాయి. గడ్డిజాతి పంటలకు బదులుగా పచ్చిరొట్ట ఎరువు పంటలను మల్చింగ్ కొరకు ఉపయోగిస్తే నేలలకు సహజస్థితిలో నత్రజని కూడా లభిస్తుంది. రైతులకు అందుబాటులో ఉండే వరిగడ్డిని సాధారణంగా మల్చింగ్ కోసం వినియోగించవచ్చు. ఇది నేలపై సులువుగా పరచవచ్చు. వరిగడ్డితో పాటు చెరకు పిప్పి, వేరుశనగ తొక్కలు, ఎండిన పత్తి మొక్కలు, జొన్న, సజ్జ, ఇంతర పంటల వ్యర్థాలు కూడా ఉపయోగపడతాయి.

కూరగాయ పంటలను సాగుచేస్తున్న నేలలో తక్కువ పరిమాణంలో లభ్యమయ్యే వంటింటి వ్యర్థాలతో మల్చింగ్ చేయవచ్చు. కాగితపు చెత్తను కూడా శుభ్రపరిచి మల్చింగ్ కోసం వినియోగించవచ్చు. మల్చింగ్ చేయడం ద్వారా నేలలోని వాతావరణ వ్యవస్థలు వృద్ధి చెంది నేలలోని పోషకాల స్థాయి పెరుగుతుంది. మల్చింగ్ చేపట్టిన భూముల్లో సేంద్రియ పదార్థాలు కూడా వృద్ధి చెందుతాయి. దీర్ఘకాలంగా మల్చింగ్ చేస్తున్న భూముల్లో సాగుచేసిన పంటల్లో దిగుబడి ఎక్కువగా ఉండటం, చీడపీడలను తట్టుకునే నిరోధకత పెరుగుతుంది.

ప్లాస్టిక్ మల్చింగ్

ఉద్యాన పంటలలో ప్రస్తుతం ప్లాస్టిక్ మల్చింగ్ ప్రాధాన్యత పొందుతోంది. ముఖ్యంగా కూరగాయల పంటలను స్థిరంగా సాగుచేయడానికి వీలుగా వ్యవసాయ భూములను చిన్న చిన్న మడులుగా చేసి కూరగాయల సాగుచేయవచ్చు. ఇటువంటి మడుల్లో ప్లాస్టిక్ మల్చింగ్‌తో పాటు బిందు సేద్యం పాటిస్తే తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయవచ్చు.

మల్చింగ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు

భౌగోళిక పరిస్థితులు, నేల స్వభావం బట్టి మల్చింగ్ చేపట్టాలి. పంటల సాటు సమయంలో మల్చింగ్ చేయాలంటే తదనుగుణంగా పంటల సరళి పాటించాలి. వరుసల్లో పంటలను నాటుకుంటే మల్చింగ్ చేయడం సులువు. ఎక్కువ విస్తీర్ణంలో మల్చింగ్ చేయదలిస్తే అందుబాటులో ఉండే వనరులను మల్చింగ్ పదార్థాలుగా వినియోగించాలి. మల్చింగ్‌కు ఎంచుకున్న గడ్డిముక్కలను, ఇతర వ్యవసాయ వ్యర్థాల వల్ల పంటలో కలుపు సమస్య, చీడపీడల బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

మల్చింగ్‌తో లాభాలు

నేలలో సారాన్ని కాపాడటంలో మల్చింగ్ పద్ధతి సమర్థవంతమైనది. పంటలు సాగుచేయని కాలంలో నేలలను కప్పి ఉంచి సహజ రక్షణను అందించడంలో సహకరిస్తుంది. పంట కాలంలో మల్చింగ్ చేయడం వల్ల నేలలోని తేమ ఆవిరి కాకుండా అడ్డగించి, ఎల్లప్పుడు తేమ ఉండేలా ఉపకరిస్తుంది. ఉష్ణోగ్రత వ్యత్యాసాల వల్ల నేల భౌతికస్థితి దెబ్బతినకుండా కాపాడుతుంది. పంటల మధ్య మల్చింగ్ పదార్థాలు పరచడం వల్ల కలుపు మొక్కలు సహజసిద్ధంగా అదుపులో ఉంటాయి.

కేరాఫ్ 'ఫుడ్' పాత్

- ఫుడ్ ఆన్ వీల్స్‌కు చిరునామా సొసైటీ రోడ్డు
- వినియోగదారులు కోరుకునే చోటే ఆహారం.. పానీయాలు
- రాత్రి సందడిగా మారుతున్న సొసైటీ రోడ్డు


సొసైటీ రోడ్డులోని పలు రకాల దుకాణాలు


బారులు తీరిన ఫాస్ట్‌ఫుడ్ మొబైల్ వాహనాలు

తణుకు: మామూళ్ల బెడద లేదు... కరెంటు.. షాపు అద్దె లేదు.. ఒకే వ్యాపారం చేయాలన్న ఒత్తిడి లేదు. నచ్చిన చోట మెచ్చిన వ్యాపారం చేసు కోవచ్చు. టిఫిన్ సెంటర్ నుంచి బిర్యానీ బండి వరకూ ఏదైనా చేసుకునే వెసులుబాటు.. వినియోగదారులు మెచ్చే ఆహారం.. మొబైల్ బిజినెస్ ఇప్పుడు ఎవర్ గ్రీన్ ట్రెండ్‌గా మారింది. పట్టణీకరణ పెరగడంతో మనుషుల అవసరాలు, ఆలోచనల్లో కూడా చాలా మార్పులు వచ్చాయి. బిజీబిజీ జీవనంలో ప్రతీది శుచి, శుభ్రతతో ఉన్న వస్తువులు తమ వాకిట్లోకి, లేదా తాము విధులు నిర్వహించే చోట, ఆఫీసుకు వెళ్లే మార్గంలో ఉంటే బాగుంటుంది అనుకుంటు న్నారు. జీవనం యాంత్రికం అయిపోవడంతో హోటళ్లు, షాపులకు వెళ్లే సమయం చాలా మందికి దొరకడం లేదు. దీంతో వినియోగదారుల అవసరా లకు తగిన విధంగా వ్యాపారులు సైతం సిద్ధం అవు తున్నారు.

సుమారు 50 పైగా...

మొబైల్ హోటళ్లు, బిర్యానీ సెంటర్లు వినియోగదా రులకు ఇట్టే అందుబాటులోకి వస్తున్నాయి. చివ రకు కొబ్బరి బొండాలు.. పలు రకాల పండ్లు వం టివి కూడా ఆటోల్లో అమ్మేస్తున్నారు. తణుకు పట్ట ణంలోని సొసైటీ రోడ్డులో సుమారు 50 పైగా దుకాణాలు ఏర్పాటు చేశారు. టిఫిన్స్, నూడిల్స్, పానీపూరీ, చాట్, చీకులు, బిర్యానీ, పుల్కా, మం చూరియా, చికెన్ పకోడి, స్వీట్స్‌తో పాటు చెరకు, బత్తాయి రసం, కొబ్బరి బొండాలు, బొప్పాయి వం టివి కూడా ఇదే రోడ్డులో విక్రయిస్తున్నారు. దీని వల్ల వినియోగదారుల చెంతకే ఆహార పదార్థాలు చౌక ధరలకు అందడం ఒక విషయమైతే.. వ్యాపారులు కూడా ఒకే చోట ఉండి అక్కడి పరి స్థితుల మీదనే ఆధారపడకుండా ఎక్కడ, ఏ సమ యంలో మంచి వ్యాపారం జరుగుతుందో అక్కడికి వెళ్లిపోతున్నారు. పైగా ఈ వాహనాల్లోని ఆహార పదార్థాలు శుచి, శుభ్రత, నాణ్యంగా ఉండటంతో వినియోగదారుల నుంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం పట్టణంలోని గజం స్థలం ధర చుక్కలంట డం, పైగా రోడ్డు పక్కన తోపుడు బండి పెట్టుకుం దామన్నా రకరకాల ఒత్తిళ్లు, మామూళ్ల బెడద పెరి గిపోవడం, కరెంటు, షాపు అద్దెలాంటి ఇబ్బందుల వల్ల ఈ మొబైల్ వ్యాపారమే బేషుగ్గా ఉందని వ్యాపారులు అంటున్నారు. వినియోగదారులు హోటళ్లకు వెళ్లి వేచి ఉండాల్సిన పని లేకుండా పను లకు వెళ్లే దారిలోనే టిఫిన్, కొబ్బరి బొండాలు, బిర్యానీ వంటివి దొరుకుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఫుడ్ ఆన్ వీల్స్‌కు ఆదరణ..

తణుకు : తణుకు పట్టణంలోని సొసైటీ రోడ్డులో ముఖ్యంగా వెంకటేశ్వర థియేటర్ సెంటర్ నుంచి జాతీయ రహదారి శర్మిష్ఠ సెం టర్ వరకు ఫుడ్ ఆన్ వీల్స్ ఘుమఘుమలు పం చుతున్నాయి. సాయంత్రమైతే చాలు.. ఈ రోడ్డులో పదుల సంఖ్యలో బళ్లలో కోరుకునే ఆహారం దొరుకుతోంది. చేతిలో కార్డు ఉండే చాలు.. ఏం కావాలో అవి తినవచ్చు. ఏటీఎం డెబిట్/క్రెడిట్ కార్డ్స్‌తో పాటు పేటీఎం.. గూగూల్ పే.. ఇలా ఎన్నో రకాల వెసులుబా టుతో కోరింది తిని బిల్ చెల్లించుకోవచ్చు. సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఇక్కడ టిఫిన్స్... నూడిల్స్... చికెన్ జాయిం ట్స్... ఫ్రైడ్ రైస్... ఇలా అన్ని రకాల వంట కాలతో పాటు చల్లని పానీయాలు కూడా మొబైల్ వ్యాన్లలో లభిస్తున్నాయి.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్ కుమార్ గుప్తా


సింహాద్రి లక్ష్మణ్ కుమార్ గుప్తా

తణుకు టౌన్: మండల ఆర్య వైశ్య సేవా సంఘం అధ్యక్షుడి గా దువ్వ గ్రామానికి చెందిన సింహాద్రి లక్ష్మణ్‌కుమార్ గుప్తా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. సోమవారం తణు కు రూరల్ మండలం మండపాక గ్రామంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు మానేపల్లి శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్‌కుమార్ గుప్తా, ఉపాధ్యక్షు డిగా వంకాయల రామకృష్ణ, కార్యదర్శిగా కంక టాల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా గొబె ల సత్యనారాయ ణ, కోశాధికారిగా బోడా శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు లక్ష్మణ్‌కుమార్ గుప్తా తెలిపారు. కార్యక్రమంలో తణుకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మానేపల్లి శ్రీనివాసు, పట్టణ కార్యదర్శి కొత్త మాణిక్యాలరావులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దేవస్థాన వ్యవసాయ భూమి బహిరంగ వేలం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణం లోని గునుపూడిలో పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం నం దు సోమవారం 52.79 ఎకరాల వ్యవసాయ భూమి 3 ఏళ్ల కాలపరిమితికి వేలం పాట నిర్వహించారు. బహిరంగ వేలం పాటలో రూ.16,69,000 ఆదాయం వచ్చిందని ఈఓ డి.కృ ష్ణంరాజు తెలిపారు.

శంకరమఠంలో విశేష పూజలు



శంకరమఠం పూజల్లో పాల్గొన్న సచ్చిదానంద సరస్వతీ స్వామి, పాల్గొన్న భక్తులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం పట్టణం లోని శంకరమఠంలో శ్రీరుద్రయాగం సోమవారం ఐదోవ రోజుకు చేరుకుంది. తపోవనం సచ్చిదానం ద సరస్వతీ స్వామి వారిచే మహాపూర్ణాహుతి నిర్వహించారు. కుంభాభిషేకం, మహా నివేదనలు జరిగాయి. శృంగేరి పరీక్షాధికారి గుళ్లపల్లి దత్తా త్రేయ ఘనపాఠి, పండితులచే రుద్ర క్రమం పారాయణం చేశారు. ఆదిశంకరాచార్యులకు విశేష అర్చనలు, ఉమా చంద్ర మౌళీశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు సర్వమంగళ అమ్మవారికి విశేష కుంకమార్చన, అవబృంధస్నానం, ఆశీర్వచనాలు ప్రత్యేక పూజలు చేశారు. శతరుద్రీయం, అవాహిత హోమాలు జరిగాయి. దీక్షా దంపతులు, జోశ్యుల పాండురంగా శాస్త్రి, ప్రయాగ కిషోర్‌లు పూజలను పర్యవేక్షించారు. అనంతరం యాగప్రసాదంలో 3 వేల మంది పాల్గొన్నారు.

సుబ్బరాజు కుటుంబానికి పీవీఎల్ పరామర్శ

కాళ్ల: పెదఅమిరం గ్రామ వైఎస్సార్ సీపీ నాయ కుడు నడింపల్లి సుబ్బరాజు కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర సింహారాజు సోమవారం పరామర్శించారు. నడింప ల్లి సుబ్బరాజు తండ్రి రామ్మూర్తిరాజు ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. రామ్మూర్తిరాజు చిత్ర పటానికి పీవీఎల్ పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈయన వెంట వేగేశ్న జయరామకృ ష్ణంరాజు, జవ్వాది కిషోర్ పాల్గొన్నారు.

డ్రెయిన్‌పై మూతలు లేక ఇబ్బందులు

నరసాపురం: స్థానిక బస్టాండ్ పక్కన ఉన్న డ్రెయినేజీ విషయంలో మున్సిపల్ అధికారులు చూపిస్తోన్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఇటీవల డ్రెయిన్‌పై మూతలు తీసి శుభ్రం చేశారు. ఆ మూతలు యథా స్థానంలో పెట్టలేదు. అసలే శిథిలావస్థకు చేరిన ఈ డ్రెయిన్‌పై మూతలు పెట్టకపోవడంతో అటుగా వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రాంతం లో తీవ్ర దుర్గంధం కూడా వెదజల్లుతోంది. మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయిన్‌పై మూతలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు

నరసాపురం: రోడ్లపైకి పశువులను వదిలితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటే శ్వరరావు హెచ్చరించారు. స్థానిక మార్కెట్ ప్రాం తంలో పశువులు విచ్చలవిడిగా సంచరించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడడంతోపాటు ప్రమా దాలు సంభవివంచడంపై ఫిర్యాదులు వస్తు న్నాయని తెలిపారు. యజమానులు తమ పశువు లను కట్టడి చేసుకోవాలని మైక్ ప్రచారం చేశామని, వారు తీరు మార్చుకోకపోతే పోలీసుల సహకారం తో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెరువులో నీరు నింపే పనులు పూర్తి

నరసాపురం: పట్టణంలో మున్సిపల్ మంచినీటి చెరువును నింపే పనులు పూర్తయ్యాయని మున్సి పల్ చైర్పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. పం ట కాలువకు నీటిని విడుదల చేయడంతో కాలువ నుంచి మోటార్ల ద్వారా చెరువులో నీటిని నింపే పనులు వారం రోజుల క్రితం ప్రారంభించామ న్నారు. రోజుకు తొమ్మిది ఎంఎల్‌డీ సామర్థ్యం గల నీటిని చెరువులోకి నింపినట్టు చెప్పారు.

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు


మసీదులో ప్రార్థనలు చేస్తున్న ఇమామ్

తాడేపల్లిగూడెం (టీఓసీ): బక్రీదు త్యాగానికి ప్రతీ కగా నిలుస్తుందని మసీద్ ఇమామ్ మొహమ్మద్ అన్వర్ హస్మి తెలిపారు. పట్టణంలో సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను నిర్వహించారు. ఉదయం నుంచి మసీదుల్లో బక్రీదు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, అంకిత భావానికి నిదర్శనం అన్నారు. ప్రపంచ మానవళి సుఖ శాంతులతో సోదర భావంతో మతాలకు అతీ తంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు. దైవాజ్ఞ ప్రకారం తోటివారితో స్నేహం, ప్రేమ పెంపొందించుకొని, అల్లాపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షుడు షేక్ రఫత్, కార్య దర్శి సర్ధార్ ఖాన్, రఫీ, షేక్ వలి, రిజ్వాన్, ఆటో వల్లి, బాబర్ బాయ్, లాల్ బాషా, షకీల్, సర్తాజ్, రబ్బాని, షాజహాన్, ఎస్కే నౌషాద్ మొహిద్దీన్, యువకులు, పిల్లలు పాల్గొని ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ ఆలింగనాలు జరిపారు. చిన్న మసీద్, మెట్ట మదీనా మసీద్, బాలాల్ మసీద్, కుబా మసీద్, వీకర్స్ కాలనీ మసీద్‌లలో ఈద్ నమా జులు నిర్వహించారు.

వీరపేరంటాలమ్మ ఆలయంలో చీరల వేలం


పేరంటాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

ఉండి: మండలంలోని వెలివర్రు వీరపేరంటా లమ్మ అమ్మవారి దేవస్థానంలోని చీరలు, రవికెలు, దుకాణం తదితరాల కొరకు సోమవారం వేలం నిర్వహించారు. ఆలయ ఈవో సాగి రంగరాజు ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు జరిగాయి. ఇం దులో అమ్మవారికి భక్తులు సమర్పించే చీరలు, రవికెలు వేలం ద్వారా రూ.2.64 లక్షల ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి రూ.1.09 లక్షలు అధికంగా లభించిం దన్నారు. అదేవిధంగా అమ్మవారి ఆలయ ప్రాం గణంలో దుకాణానికి రూ.3.01 లక్షలకు వేలంను దక్కించుకున్నారు. గత ఏడాదికంటే అధికంగా రూ.41 వేలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అమ్మవారి చెరువుగట్టుపై వున్న కొబ్బరిచెట్లను గత ఏడాది రూ.7300 ధరకు వేలం వేశారు. కాగా అమ్మవారి ఆలయంలోని కొబ్బరి చెక్కలు, షామి యానా దుకాణం నిర్వహణ వేలం వాయిదా వేసి నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు, వెలివర్రు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివి


లయన్స్ క్లబ్ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం పట్టణం లో లయన్స్‌క్లబ్ సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడే పల్లిగూడెం నూతన కార్యవర్గం 2024–25 సంవ త్సరానికిగాను ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ వంకా రవీం ద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరైయారు. నూతన అధ్యక్షుడిగా చార్టెడ్ అకౌంటెంట్ వీవీఎస్ లక్ష్మీనారా యణ, కార్యదర్శిగా చిన్నం జగదీష్, కోశాధికారిగా భీమవరపు మహాలక్ష్మిలు ప్రమాణ స్వీకారం చేశారు. పది మంది పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యా లరావు, రీజియన్ చైర్‌పర్సన్లు మదన్మోహన్ అగ ర్వాల్, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, ఎలక్టెడ్ రీజి యన్ చైర్‌పర్సన్ సత్యనారాయణ, జోన్ చైర్ పర్సన్ సుంకర శ్రీనివాస్, దాట్ల లక్ష్మీపతి రాజు, గ్రంధి సత్యనారాయణ, డాక్టర్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, హరిబాబు, పచ్చా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గురువుల ఆశీస్సులు అందరికీ ఉండాలి

ఆకివీడు: గురువుల ఆశీస్సులు అందరికీ ఉండాల ని, దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ సేవలు ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించడం, శిష్యులు ఏర్పడటం అభినందనీయమని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక దత్త క్షేత్రంలో సోమవారం స్వామీజీ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. హోమంలో పాల్గొని పూర్ణాహుతి చేశారు. ఆలయంలో భజన మండలు లకు చెందిన మహిళలు 2 లక్షల లలితా పారా యణం చేయడం పట్ల ఆయన అభినందించారు. దత్తాత్రేయ, పంచముఖ ఆంజనేయస్వామి, అన్నపూర్ణమ్మ విగ్రహాల్ని దర్శించుకున్నారు. కార్య క్రమంలో దత్త క్షేత్ర కార్యదర్శి కె.కృష్ణమూర్తి, కౌన్సిలర్ కిమిడి అరుణ కుమారి, దత్త సేవకులు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఆకివీడు: దత్త పీఠాధిపతి సద్గురు గణపతి సచ్చిదానం ద స్వామీజీ 82వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక దత్త క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్త హోమం, గాయత్రీ, ధన్వంతరి, కుమార గణపతి పూజ, లలితా హోమం, పూర్ణాహుతి జరిపారు. మహిళలు లలితా పారాయణం చేశారు. దత్త క్షేత్ర కార్యదర్శి కంభంపాటి త్రినాథ కృష్ణమూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కేన్సర్ పట్ల అప్రమత్తత అవసరం


కేన్సర్ వైద్యశిబిరంలో మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మాణిక్యాలరావు

ఉండి: కేన్సర్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉం డాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యా లరావు కోరారు. సోమవారం ఉండి లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో క్లబ్ ఆధ్వర్యంలో రొమ్ము కేన్సర్ పరీక్షా ఉచిత శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 150 మంది హాజరై పరీక్షలు చేయించుకు న్నారు. క్లబ్ సభ్యుడు సాగిరాజు సాంబరాజు దంప తుల ఆర్థిక సహకారంతో కార్యక్రమ నిర్వహణ, రోగులకు అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నర్ మాట్లాడుతూ ప్రస్తుతం కేన్సర్ రోగుల సంఖ్య పెరగడం ఆందోళన కరంగా ఉందని అన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే రోగాలను ముందుగానే పసిగట్టి వాటి నివారణకు తగిన వైద్యం అందించవ చ్చునన్నారు. అలాగే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన సమ యంలో ప్రజలు వాటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచిం చారు. కేన్సర్‌పై అవ గాహన కార్యక్రమం, ఉచిత పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై చాలా సంతోషంగా ఉందని క్లబ్‌ను ఆయన అభినందిం చారు. జిల్లా గవర్నర్ ఏరియా రిప్రజెంటేటివ్ మాది రెడ్డి కృష్ణకుమారి మాట్లాడుతూ కేన్సర్‌ను ముందు గానే పసిగడితే వైద్యుల సూచనలు, సలహాల మేరకు దానిని నివారించుకోవచ్చునని తెలిపారు. కార్యక్ర మంలో కన్నెగంటి రూత్‌కళ, రుద్రరాజు నరసరాజు, మణిపాల్ ఆసుపత్రి ఏరియా కోఆర్డినేటర్ వినోద్, సత్తి బ్రహ్మారెడ్డి, బీ హరనాథరాజు, పాలతీర్థపు నర్సింగరావు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, కాగిత మహంకాళి, బొండాడ కేశవరావు, గొట్టుముక్కల రాము, బుద్ధరాజు సుబ్బరాజు, కలిదిండి సీతా రామరాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కొండలరాయుడి 16వ వార్షిక మహోత్సవాలు ప్రారంభం


అత్తిలిలో కొండలరాయుడు స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

అత్తిలి: స్థానిక గంటావారిపుంతలో కొలువై ఉన్న కొండలరాయుడు స్వామివారి ఆలయ 16వ వార్షికోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారి ఆలయంలో కలశస్థాపన పూజలు చేశారు. స్వామివారిని విశేషంగా అలంకరిం చారు. ఈసందర్భంగా హరే శ్రీనివాస కోలాట భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీస్వా మివారి వార్షిక మహోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు జరుపుతున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు గొట్టుముక్కల సత్యనారాయణ రాజు తెలిపారు. ఈనెల 18న స్వామివారికి రుద్రాభిషేకం, 19న కోలాట భజనలు, 20న అఖండ అన్నసమారాధన కార్యక్రమాలు జరు గుతాయని తెలిపారు.

కృష్ణపరమాత్మకు పంచామృతాభిషేకాలు


ప్రత్యేక అలంకరణలో కృష్ణపరమాత్మ

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని రామచంద్రరా వుపేటలోని కృష్ణ యోగ ధ్యాన మందిరంలో కృష్ణపరమాత్మకు సోమవారం ఉదయం ఆలయ అర్చకులు ఆదూరి సాయి కిరణ్‌చే పం చామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చ నలు జరిగాయి. స్వామి వారిని విశేషంగా అలంకరించారు. నూతన పట్టు వస్త్రాలు, పుష్పమాలలు సమర్పించారు. సామూహిక భగవద్గీత పారాయణంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్‌రాజు పర్యవేక్షించారు.

బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణ


తణుకులోని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు పట్టణ పరిధిలోని పాతవూరు ఈద్గాను సోమవారం సందర్శించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం వారి తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు చిట్టూరి సాయిబాబు, చిట్టూరి స్వర్ణలత, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట సాగుతో భూమి సారవంతం

మొగల్తూరు: పచ్చిరొట్ట సాగుతో భూమి సారవంతం అవుతుందని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ తెలిపారు. వ్యవసాయ శాఖ వేసవిలో పచ్చిరొట్ట విత్తానాలను సబ్సిడీపై అందిస్తున్నట్టు చెప్పారు. జీలుగు సాగు వల్ల అనేక ప్రయోజనాలున్నాయన్నారు. సార్వా సాగుకు ముందు చేలో పెరిగిన జీలుగును కలిపి దున్నితే నేలకు సారం పెరుగుతుదని, నేలకు నత్రజని, ఫాస్ఫేట్ అందుతాయని వివ రించారు. నేల గుల్లగా మారి నేలలోకి నీరు ఇం కే గుణాన్ని పెంచడంతో నీటి నిల్వసామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఎరువుల వాడకాన్ని కూడా 15 శాతం తగ్గిస్తుందని వివరించారు. మొగల్తూరు మండలంలో దాళ్వా పంట పూర్త యిన తర్వాత ఎక్కువ మంది రైతులు జీలుగు సాగు చేశారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మవారికి కలవపూడికి చెం దిన సూర్యకాంతం 4 గ్రాముల బంగారం సమ ర్పించారు. వారికి ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం, రసీదును అందజేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

22న దేవల మహర్షి జయంతి

పెనుగొండ: మొట్టమొదటి వస్త్ర ప్రదాత, పరమ శివుని జ్ఞాన నేత్రం నుంచి ఉద్భవించిన దివ్య తేజోమయుడు, దేవాంగ మూల పురుషుడు దేవల మహర్షి జయంతి మహోత్సవాన్ని ఈ నెల 22న వైభవంగా నిర్వహించాలని జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లాడ సూర్య భాస్కరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ప్రాంతంలోనూ కమిటీ సభ్యులు బాధ్యతలు తీసుకొని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మండిపోతున్న ఎండలు

- జూన్ మూడో వారంలో కూడా తీవ్ర ఉష్ణోగ్రతలు
- అల్లాడిపోతున్న ప్రజలు



రాకపోకలు లేకపోవడంతో నిర్మానుష్యంగా ఉన్న జాతీయ రహదారి

పెంటపాడు: జిల్లాలో ఎండలు మండిపో తున్నాయి. రోజురోజుకూ వేసవి తీవ్రత పెరుగుతోంది. ఏప్రియల్ నుంచి ప్రారంభ మైన ఎండలు ఏకదాటిగా జూన్ మూడో వారంలో కూడా కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటలకే భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఉదయం 10 గంటలకే రోడ్లపైకి రాకపోకలు తగ్గుతున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగుతోంది. అధికంగా ఎండ, ఉక్క పోత వల్ల ప్రజలు అల్లాడి పోతున్నారు. అత్యవసర పనులు ఉంటే మినహా ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొం ది. నిర్మానుష్యంగా రహదారులు ఉంటు న్నాయి. ఎండ తీవ్రతను తట్టుకోలేక 16వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఎండ తీవ్రత సమయంలో రోడ్లకు ఇరువైపులా చెట్లకింద వాహనాలు నిలిపివేసి సేదదీరుతున్నారు. ఫలితంగా ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా దర్శనమి స్తున్నాయి. అత్యవసర పనులపై బయటకు వచ్చేవారు ఎండనుండి రక్షణగా గొడుగు లు, క్యాప్‌లు వంటి రక్షణ సాధనాలను విని యోగిస్తున్నారు. ఎండ నుంచి రక్షణ పొం దేందుకు వీలుగా శీతల పానీయాలను ఆశ్ర యిస్తున్నారు. ఫలితంగా జ్యూస్‌సెంటర్లు, కొబ్బరిబొండాల వ్యాపారాలు జోరుందుకు న్నాయి. వాటి రేట్లు కూడా పెరిగాయి. మరో పక్క ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయనే హెచ్చరికలను వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకొంటే మేలు

- ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగును తీసుకెళ్లాలి.
- పలుచని తెలుపురంగు కాటన్ వస్త్రాలు ధరించాలి.
- తలకు టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు చుట్టుకోవాలి.
- ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గం టల వరకు ఆరుబయట అధికశ్రమతో కూడిన పనులు చేయరాదు.
- మజ్జిగ, నిమ్మరసం, మంచినీరుతో పాటు, ఓఆర్ఎస్ ద్రావణం,శీతల పానీ యాలు వెంట తీసుకెళ్లాలి.
- వడదెబ్బ తగిలినవారికి వెంటనే వైద్యప రీక్షలు చేయించాలి.
- ఎక్కువగా నీరు, ద్రవపదార్థాలు సేవించాలి.
- ఎండలో పనిచేయాల్సి వచ్చినప్పుడు ప్రతీ 20 నిముషాలకు ఒకసారి ద్రవ పదార్థాలు తీసుకోవాలి.

వడగాలులతో జాగ్రత్త



రోజురోజుకూ ఉష్ణో గతలు పెరిగిపోతు న్నాయి. వడగాలులు వీస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ తీవ్రత మరింత పెరిగే అవ కాశం ఉంది. ఎండలలో పనిచేసేవారికి, తిరిగేవారికి వడదెబ్బ తగిలే ప్రమాదముం ది. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే నీడ ప్రదేశానికి చేర్చాలి. తడి క్లాత్‌తో శరీర మంతా తుడిచి, చల్లని గాలి తగిలే విధంగా చూడాలి. ఓవర్‌రి హైడ్రేషన్ (ఓఆర్ఎస్) ద్రావణం తాగించి, వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించాలి. పీహెచ్‌సీల్లో అవసరమైన మందులను ఉచితంగా పం పిణీ చేస్తున్నాం.

– డాక్టర్ పూజిత, ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి, ముదునూరు పీహెచ్‌సీ